News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :142 | ఖమ్మం | బుధవారం, జూలై 1, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం చేయూతనిస్తుంది



రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి

రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం చేయూత ఇస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ,కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.మంగళవారం జిల్లాలోని జైపూర్ మండలం గంగిపల్లి వివరాలు 2లో..

## రాజాసింగ్‌కు నాంపల్లి ప్రత్యేక కోర్టులో భారీ ఊరట



•2022లో మునావర్ ఫారూఖీ షోను వ్యతిరేకించిన రాజాసింగ్ దేశవ్యాప్తంగా దుమారం రేపిన రాజాసింగ్ వీడియో

## తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో 2025 జూన్ 30వ తేదీ ఒక చీకటి రోజు



సిగాచి పరిశ్రమలో 54 మంది కార్మికులు సజీవదహనమైన ఘటనను గుర్తు చేసుకున్న హరీశ్
20 కిలోమీటర్ల దూరంలో ఉన్నా రేవంత్ రెడ్డి రాలేదని విమర్శ
మృతి చెందిన కార్మికుల కుటుంబాలను మోసం చేయవద్దని వ్యాఖ్య

తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో 2025 జూన్ 30వ తేదీ ఒక చీకటి రోజు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి పరిశ్రమలో కూలి కోసం వలస వచ్చిన 54 మంది పేద కార్మికులు సజీవదహనమైన ఘోర ఘటనకు ఏడాది పూర్తయిన సందర్భంగా ఆయన వివరాలు 2లో..

## విజయవాడ బైపాస్ లో ఘోర రోడ్డు ప్రమాదం..

-బైపాస్‌పై ఘోర రోడ్డు ప్రమాదం
-రెండు లారీల మధ్య నలిగిపోయి నుజ్జునుజ్జయిన కారు
-ఓ స్కూటరిస్టుకు కూడా ప్రమాదం
-ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి, ఒకరి పరిస్థితి విషమం
-అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసుల ప్రాథమిక నిర్ధారణ
-ఘటనాస్థలిలో భారీగా నిలిచిపోయిన ట్రాఫిక్

# మాట నిలబెట్టుకున్న సీఎం.. రైతు భరోసా నిధుల విడుదల

బటన్ నొక్కిన సీఎం రేవంత్
తొలి విడతలో 44.28 లక్షల మంది రైతులకు లబ్ధి
రైతు ఖాతాల్లో రూ.2,482 కోట్ల జమ
శిల్పకళా వేదికలో నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి
వానాకాలం సాగుకు అండ..

ఎన్నికల హామీ మేరకు రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం విడుదల చేశారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో బటన్ నొక్కి నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశారు. తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 44.28 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.2,482.02 కోట్లను ప్రభుత్వం జమ చేసింది రేవంత్ సర్కారు. వానాకాలం పంటల సాగుకు పెట్టుబడి సాయంగా ఈ



నిధులు రైతులకు అందనున్నాయి.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడిన ముఖ్యమంత్రి, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యమని, రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. రైతుల అభ్యున్నతి, వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని స్పష్టం చేశారు.



వివరాలు 2లో..

## అమర్‌నాథ్ యాత్రకు ఉగ్రముప్పు..

జులై 3న ప్రారంభం కానున్న అమర్‌నాథ్ యాత్ర నేపథ్యంలో భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేశారు.



## భూ యాజమాన్య హక్కులు ఆలయాలకే ఉండాలి

స్థలాలు ఎవరికి కేటాయించినప్పటికీ, ఆయా భూములపై పూర్తి యాజమాన్య హక్కులు మాత్రం ఆలయాలకే ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ సమగ్ర అభివృద్ధి, భూ కేటాయింపులపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ వివరాలు 2లో..

## జులై 2న తెలంగాణ కేబినెట్ అత్యవసర భేటీ

మధ్యాహ్నం 3 గంటలకు రేవంత్ అధ్యక్షతన కేబినెట్ భేటీ
ఈరోజు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసిన చీఫ్ సెక్రటరీ
ఉన్నతాధికారులంతా కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని ఆదే

తెలంగాణ రాష్ట్ర కేబినెట్ అత్యవసరంగా భేటీ కానుంది. జులై 2వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ కీలక సమావేశం వివరాలు 2లో..

## ధాన్యం ఉత్పత్తి, సేకరణలో దేశంలోనే తెలంగాణ టాప్




గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాల్లో విధ్వంసం చేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. హైదరాబాద్‌లో జరిగిన రైతు భరోసా సభలో మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వం వివరాలు 2లో..




## భద్రాద్రి కొత్తగూడెంలో ఈగల్ ఫోర్స్ మెరుపు దాడి

జిల్లాలో ఈగల్ ఫోర్స్, స్థానిక పోలీసులు.. భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు చేశారు. సారపాక ఐటీసీ వెస్ట్ గేట్ సమీపంలో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఒడిశా అడవుల నుంచి ఆంధ్రప్రదేశ్ మీదుగా ఉత్తరప్రదేశ్‌కు అక్రమంగా తరలిస్తున్న భారీ గంజాయి రవాణాను పోలీసులు అడ్డుకున్నారు. నిందితులు వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో ఎయిర్‌టెల్ విస్తరణకు ఆహ్వానం



హైదరాబాద్‌లో ఎయిర్‌టెల్ విస్తరించండి.. సునీల్ మిట్టల్‌కు సీఎం రేవంత్ ఆహ్వానం
సీఎం రేవంత్‌తో సునీల్ మిట్టల్ భేటీ
డిజిటల్, క్లౌడ్, ఏఐ రంగాలపై దృష్టి పెట్టాలని సూచన
తెలంగాణ పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా వివరణ

తెలంగాణలో డిజిటల్ రంగంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని భారతి ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ భారతి మిట్టల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకొని ఎయిర్‌టెల్ డిజిటల్, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, కృత్రిమ మేధ రంగాల్లో వివరాలు 2లో..




## భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి..

-తెలంగాణలో సర్వర్లు డౌన్!
-రెండు రోజులుగా పనిచేయని సర్వర్లు!
-స్తంభించిన స్లాట్ బుకింగ్, చలాన్, ఈ-కేవైసీ సేవలు
-కార్యాలయాల వద్ద ప్రజలు పడిగాపులు
-మూడు నెలల్లో ఇది నాలుగోసారి
-సర్వర్ల పునరుద్ధరణకు సాంకేతిక బృందం కసరత్తు

# రైతన్నలకు గుడ్‌న్యూస్.. రైతు భరోసా నిధులు విడుదల మీకు వచ్చాయా

ఎదురుచూస్తున్న రైతన్నలకు రేవంత్ సర్కార్ అదిరిపోయే శుభవార్త చెప్పింది. వానాకాలం సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా నిధులను సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం అధికారికంగా విడుదల చేశారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన రైతు భరోసా సదస్సులో పాల్గొన్న ఆయన బటన్ నొక్కి నిధుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు ఖాతాల్లో మూడు విడతల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయల జమ చేయాలనే లక్ష్యం పెట్టుకున్న ప్రభుత్వం మంగళవారం తొలి విడతగా రెండు ఎకరాల్లోపు ఉన్న రైతులకు ఖాతాల్లో నిధులు జమ చేసింది. అంటే ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్న, సన్నకారు రైతుల ఖాతాల్లో నిధులు జమ అయ్యారు. ఇక తొలి విడతలో భాగంగా మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 2 ఎకరాల లోపు భూమి ఉన్న సుమారు 41.37 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి పెట్టుబడి సాయం కింద రూ. 2,482.02 కోట్ల జమ చేశారు. ఇందులో ఒక ఎకరం లోపు ఉన్న రైతులు 14.65 లక్షల మంది ఉండగా.. వారి ఖాతాల్లో రూ. 878.94 కోట్లు, రెండు ఎకరాల లోపు ఉన్న రైతులు 26.72 లక్షల మంది ఉండగా వారి ఖాతాల్లో రూ. 1,603.08 కోట్లను ప్రభుత్వం జమ చేసింది.కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి జూలై 5 వరకు ఛాన్స్ ఇదిలా ఉండగా ఇప్పటివరకు రైతు భరోసా జాబితాలో పేరు నమోదు కాని వారు లేదా జూన్ 15 లోపు కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ పొందిన రైతులకు ప్రభుత్వం మరో ఛాన్స్ కల్పించింది. అర్హులైన కొత్త రైతులు అవసరమైన ధ్రువపత్రాలను తమ గ్రామంలోని ఏఈవోకు అందజేసి పథకానికి ధరఖాస్తు చేసుకోవాలని సూచించింది.

# భూ యాజమాన్య హక్కులు ఆలయాలకే ఉండాలి: సీఎం రేవంత్

ఈ సందర్భంగా ఆలయ భూముల పరిరక్షణ, భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన నిర్మాణాలపై అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. యాదగిరిగుట్టలో హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు భూమి కేటాయింపు విషయమై స్పందిస్తూ, సదరు ల్యాండ్‌ను ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారమే కేటాయించాలని సీఎం స్పష్టం చేశారు. అలాగే, ఆలయ పరిధిలో వివిధ మతాలకు స్థలాలు ఇచ్చే అంశంపై స్పష్టమైన, పారదర్శకమైన విధానాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కుల సంఘాలకు స్థలాల కేటాయింపులపై కూడా నిర్దిష్ట నిబంధనలతో కూడిన ఒక పాలసీని సిద్ధం చేయాలని చెప్పారు. ఈ భూ కేటాయింపుల ప్రక్రియలో దేశంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుమలలో అనుసరిస్తున్న నిబంధ నలు, విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. యాదగిరిగుట్టపై భక్తుల వసతి కోసం నిర్మించత లపెట్టిన అతిథిగృహాల నిర్మాణంలోనూ తిరుమల మోడల్‌నే అనుసరించాలని పేర్కొన్నారు. కొండపై కాటేజీలు, గెస్ట్‌హౌస్‌ల నిర్మాణం చేపట్టేం దుకు ఆసక్తి చూపే దాతలు, సంస్థల వివరాలతో కూడిన జాబితాను తక్షణమే రూపొందిం చాలని, వీరికి విడతలవారీగా నిర్మాణ అనుమతులు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. ఆలయ పరిసరాల్లో భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాలను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో ఒక ప్రత్యేక టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక యాదగిరిగుట్ట ఆలయ పునర్నిర్మాణ పనులు, నాణ్యతపై గతంలో నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికను క్షుణ్ణంగా పరిశీలించి, దానిపై వారం రోజుల్లోగా సమగ్ర నివేదికను తనకు అందజేయాలని ముఖ్యమంత్రి అధికారులకు డెడ్‌లైన్ విధించారు.

# హైదరాబాద్‌లో ఎయిర్‌టెల్ విస్తరణకు ఆహ్వానం

తెలంగాణలో డిజిటల్ రంగంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని భారతి ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ భారతి మిట్టల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకొని ఎయిర్‌టెల్ డిజిటల్, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, కృత్రిమ మేధ రంగాల్లో కార్యకలాపాలను విస్తరించాలని సూచించారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధీ పెవిలియన్‌లో రేవంత్ రెడ్డిని మంగళవారం సునీల్ భారతి మిట్టల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడులకు అనుకూలంగా తీసుకొచ్చిన సంస్కరణలపై సీఎం వివరించారు. రాష్ట్రం పెట్టుబడులకు అత్యంత అనుకూల గమ్యస్థానంగా మారుతోందని పేర్కొన్న సీఎం విద్యా రంగంలో చేపడుతున్న మార్పులను కూడా వివరించారు. ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణతో పాటు విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం తీసుకుంటున్న చర్యలను వివరించారు. పారిశ్రామిక రంగ అవసరాలకు తగ్గట్టుగా యువతకు నైపుణ్యాలు అందించేందుకు ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి కూడా సునీల్ మిట్టల్‌కు వివరించారు. అలాగే ఐటీఐలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా (ఏటీసీలు) మారుస్తున్నట్లు తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలను కూడా ఆధునికీకరిస్తున్నామని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో యువతను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో సాంకేతిక రంగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ఎయిర్‌టెల్ కూడా తన కార్యకలాపాలను మరింత విస్తరించాలని కోరారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం చేయూతనిస్తుంది

గ్రామంలో 15 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి 2022-23 నిధులతో గ్రామైక్య సంఘ భవనం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మహిళల సంక్షేమంలో భాగంగా వివిధ వ్యాపార రంగాలలో మహిళా భాగస్వామ్యాన్ని స్వాగతిస్తూ అవసరమైన రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహిస్తుందని, మహిళా సంక్షేమంలో భాగంగా అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.మహిళను కుటుంబ పెద్దగా గుర్తిస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని, రాష్ట్రంలో 21 వేల కోట్ల రూపాయలు స్వయం సహాయక సంఘాలకు అందించడం జరిగిందని తెలిపారు. రుణ సదుపాయం పొందిన స్వయం సహాయక సంఘాలు సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే మరింత రుణం పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసించే విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారీలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేస్తూ చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. పెట్రోల్ బంకుల ఏర్పాటు, నిర్వహణకు మహిళా సంఘాలకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయబడి వచ్చే నెలాఖరుకు దాదాపు 1 వేయి ఇండ్లు పూర్తి కానున్నాయని, మిగతావి పురోగతిలో ఉన్నాయని తెలిపారు. రేషన్ కార్డుదారులకు చౌక ధరలు దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ జిల్లాలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు.వైద్యరంగంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులను ఏర్పాటు చేసి వైద్య సేవలు మరింత వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 5 లక్షల రూపాయల పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంపొందించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.వచ్చే నెల నుండి పెన్షన్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలను సరిదిద్దుతూ రాష్ట్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాలను అధికారుల సమన్వయంతో జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,వివిధ వ్యాపారాలలో మహిళల భాగస్వామ్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, గుడిసెలలో ఉండేవారు, అర్హులైన నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి భవన్ ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లాలోని పలు ప్రాంతాలలో మహిళ భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మహిళా సంఘాల సమావేశాలు,ఇతర పనులకు వినియోగించుకోవచ్చని తెలిపారు.మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు.అనంతరం విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.అంతకుముందు జిల్లా కలెక్టర్,మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి అర్హులైన ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, పూరించిన తర్వాత సేకరించాలని,ఫారాల పంపిణీ ప్రక్రియను జూలై 1వ తేదీ నాటికి పూర్తి చేసి ప్రతి రోజూ పురోగతి నివేదికలను సమర్పించాలని తెలిపారు.ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించి,ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదై ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదు కావడం చట్టరీత్యా శిక్షార్హమని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.బూత్ స్థాయి అధికారులు బి.ఎల్.ఓ. యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని, ఎన్యూమరేషన్ ఫారాలు సేకరించిన అనంతరం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియ పూర్తి అయిన స్టిక్కర్‌ను ప్రతి ఇంటికి అతికించాలని, ఫారాల పూరణ,సమర్పణపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాజాసింగ్‌కు నాంపల్లి ప్రత్యేక కోర్టులో భారీ ఊరట

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు నాంపల్లి ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు నుంచి భారీ ఊరట లభించింది. ఆయనపై నమోదైన కేసును కోర్టు పూర్తిగా కొట్టివేస్తూ, రాజాసింగ్‌ను నిర్దోషిగా ప్రకటిస్తూ కోర్టు తుది తీర్పునిచ్చింది. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత ఆయనపై మోపిన ఆరోపణలకు సరైన సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. కేసు వివరాల్లోకి వెళితే... 2022 ఆగస్టులో హైదరాబాద్‌లో స్టాండప్ కమెడియన్ మునావర్ ఫారూఖీ షో నిర్వహించడాన్ని రాజాసింగ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ క్రమంలో ఆయన యూట్యూబ్‌లో విడుదల చేసిన ఒక వీడియో దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. రాజాసింగ్ మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మాట్లాడారంటూ నగరంలోని పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీనిపై స్పందించిన మంగళ్‌హాట్ పోలీసులు ఆయనపై 153ఏ, 295ఏ, 505(2) తదితర సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. 2022 ఆగస్టు 23న పోలీసులు రాజాసింగ్‌ను అరెస్ట్ చేసినప్పటికీ, అరెస్ట్ ప్రక్రియలో సరైన నిబంధనలు (41ఏ సీఆర్‌పీసీ నోటీసు వంటివి) పాటించలేదంటూ స్థానిక కోర్టు రిమాండ్‌ను తిరస్కరించి, ఆయనను వెంటనే విడుదల చేసింది. అయితే, ఆ తర్వాత నగరంలో చోటుచేసుకున్న నిరసనలు, శాంతిభద్రతల సమస్యలను కారణాంగా చూపిస్తూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పోలీసులు ఆయనపై పీడీ యాక్ట్ ప్రయోగించారు. దీంతో రాజాసింగ్ దాదాపు 77 రోజుల పాటు జైలులో గడపాల్సి వచ్చింది.

## విజయవాడ బైపాస్ లో ఘోర రోడ్డు ప్రమాదం..

వివరాల్లోకి వెళితే, విజయవాడ నుంచి ఏలూరు వైపు వెళుతున్న ఓ కారును వెనుక నుంచి వేగంగా వచ్చిన కంటైనర్ లారీ బలం గా ఢీకొట్టింది. ఈ ధాటికి కారు అదుపుతప్పి ముందు వెళుతున్న ఆయిల్ ట్యాంకర్ లారీని బలంగా గుద్దుకుంది. రెండు లారీల మధ్య కారు పూర్తిగా నలిగి పోయి నుజ్జు నుజ్జ యింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న తల్లి, బిడ్డ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. నాలుగేళ్ల చిన్నారి ప్రాణాలు కోల్పోవడం అం దరినీ కలచి వేసింది. కారులో ఉన్న మరో వ్యక్తి ఈ ప్రమాదంలో రెండు చేతులు కోల్పో యి, తీవ్ర రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. అదే సమయంలో, రోడ్డుపై వేగంగా వచ్చిన ఓ స్కూటరిస్ట్ కూడా ప్రమా దానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. అదుపుతప్పిన ఆయిల్ ట్యాంకర్ లారీ... స్కూటరిస్టును ఢీకొట్టింది. దాంతో అతడు అక్కడిక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న గన్నవరం పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు క్రేన్ల సహాయంతో ప్రమాదానికి గురైన వాహనాల ను తొలగించి, రాకపోకలను పునరుద్ధరించా రు. మృతదేహాలను, క్షతగాత్రుడిని గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## జులై 2న తెలంగాణ కేబినెట్ అత్యవసర భేటీ

తెలంగాణ రాష్ట్ర కేబినెట్ అత్యవసరంగా భేటీ కానుంది. జులై 2వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ కీలక సమావేశం జరగబోతోంది. సచివాలయంలోని 6వ అంతస్తులో ఉన్న కేబినెట్ హాల్‌లో జరిగే ఈ 34వ మంత్రిమండలి భేటీకి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈరోజు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కేబినెట్ సమావేశం ఖరారు కావడంతో సచివాలయంలో పరిపాలనా పరమైన హడావుడి మొదలైంది. ప్రభుత్వంలోని అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు తమ తమ శాఖలకు సంబంధించిన అజెండా అంశాలను సిద్ధం చేసే పనిలో పడ్డారు. ఈ ప్రతిపాదనలను తెలుగు అనువాదంతో సహా రేపు మధ్యాహ్నం ఒంటి గంటకల్లా సాధారణ పరిపాలన (కేబినెట్) శాఖకు పంపాలని సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ ఏ శాఖలోనైనా ఎలాంటి అజెండా అంశాలు లేకపోతే.. 'నిల్' రిపోర్టునైనా సరే నిర్ణీత సమయానికి సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. మరోవైపు, సమావేశం జరిగే సమయంలో ఎలాంటి సాంకేతిక లేదా పరిపాలనాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తుగా గట్టి చర్యలు చేపట్టింది. కేబినెట్ భేటీ ముగిసే వరకు ప్రభుత్వ ఉన్నతాధికారులు, కార్యదర్శులందరూ కచ్చితంగా తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని సీఎస్ స్పష్టం చేశారు. దీంతో పాటు ప్రొటోకాల్ డైరెక్టర్, హార్టికల్చర్ డైరెక్టర్, ట్రాన్స్‌లేషన్స్ డైరెక్టర్, ౨+టూ యూనిట్ మేనేజర్లు సమావేశానికి అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించారు.

## ధాన్యం ఉత్పత్తి, సేకరణలో దేశంలోనే తెలంగాణ టాప్

ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షలలోపు రైతు రుణాలను మాఫీ చేశామని మంత్రి తెలిపారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లకు పైగా జమ చేసినట్లు వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్ష వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించినప్పటికీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు. రైతు సమస్యలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. 'కేసీఆర్ ఒక్క రైతుబంధు ఇచ్చి.. అన్నీ బంద్ చేశారు' అంటూ మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం నిధులు అందించే పలు వ్యవసాయ పథకాలను కూడా అప్పటి ప్రభుత్వం అమలు చేయకుండా నిలిపివేసిందని ఆరోపించారు. తెలంగాణ ప్రస్తుతం ధాన్యం ఉత్పత్తి, ధాన్యం సేకరణలో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో ఆయిల్‌పామ్ సాగులో కూడా తెలంగాణను దేశంలో నంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులకు ఎరువుల పంపిణీ, వ్యవసాయ సేవలను మరింత పారదర్శకంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా యాప్ మంచి ఫలితాలు ఇస్తోందని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కూడా ఇదే తరహా యాప్‌ను తీసుకొస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి.. తెలంగాణలో సర్వర్లు డౌన్!

తెలంగాణ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు స్తంభించిపోయాయి. సాంకేతిక లోపాలతో ప్రధాన సర్వర్లు గత రెండు రోజులుగా పనిచేయడంలేదని తెలుస్తోంది. భూములు, ఇళ్లు, ఇతర ఆస్తుల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. దీంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సర్వర్లు పనిచేయకపోవడంతో కొత్త స్లాట్ బుకింగ్‌లు, చలాన్ చెల్లింపులు, ఈ-కేవైసీ వంటి ఆన్‌లైన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ముందుగానే ముహూర్తాలు చూసుకుని స్లాట్‌లు బుక్ చేసుకున్న క్రయ, విక్రయదారులు సాక్షులతో కలిసి కార్యాలయాలకు చేరుకున్నా, గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత మూడు నెలల్లో సాంకేతిక సమస్యల కారణంగా రిజిస్ట్రేషన్ సేవలు నిలిచిపోవడం ఇది నాలుగోసారి కావడం గమనార్హం. తరచూ ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని ప్రజలు, డాక్యుమెంట్ రైటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక లోపం ఎక్కడ తలెత్తిందనే విషయంపై క్షేత్రస్థాయి అధికారులకు కూడా సమాచారం లేదు. వారు ప్రజలకు సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. దీంతో కార్యాలయాల వద్ద గందరగోళం నెలకొంది. సాఫ్ట్‌వేర్‌లో ఏర్పడిన సమస్యను గుర్తించి సర్వర్లను పునరుద్ధరించేందుకు రాష్ట్ర స్థాయి సాంకేతిక బృందం చర్యలు చేపట్టిందని ఉన్నతాధికారులు తెలిపారు. సేవలు ఎప్పటికి పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తారనే విషయంపై మాత్రం ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.

## తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో 2025 జూన్ 30వ తేదీ ఒక చీకటి రోజు

సీఎం రేవంత్ రాకపోవడం, బాధిత కుటుంబాల కన్నీళ్లు తుడవకపోవడం హృదయవిదారకమన్నారు. విమర్శలు రావడంతో మరుసటి రోజు వచ్చారని విమర్శించారు. రేవంత్ రెడ్డి మృతదేహాల సాక్షిగా ప్రతి కుటుంబానికి రూ.1 కోటి ఇస్తానని ప్రకటించినా, ప్రభుత్వం తరపున కేవలం రూ.1 లక్ష మాత్రమే ఇచ్చింది. కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ, లైఫ్ ఇన్స్యూరెన్స్, వైద్య ఖర్చులను కూడా పరిహారంలో చేర్చి మోసం చేశారని ఆరోపించారు. డెత్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పడం, ఉద్యోగాలు ఇవ్వకపోవడం, క్షతగాత్రులకు సహాయం చేయకపోవడం దుర్మార్గమన్నారు. ఈ ఘటన సామూహిక హత్య అని, 818 న్యూకి అనుమతి తీసుకుని 1777 న్యూ నడపడం, సేఫ్టీ గార్డ్స్, ఫైర్ చీూజ, డస్ట్ కంట్రోల్ వ్యవస్థ లేకపోవడం వంటి నిర్లక్ష్యాలు విచారణలో తేలాయన్నారు. ప్రభుత్వం యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం, ఎండీని అరెస్టు చేసి వెంటనే బెయిల్‌పై విడుదల చేయడం లోపాయికారీ ఒప్పందాన్ని సూచిస్తుందని విమర్శించారు. సిగాచి డైరెక్టర్ల ఆస్తులను అటాచ్ చేసి కోటి రూపాయల పరిహారం తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. "మాట తప్పడం మీకు అలవాటే కానీ, ప్రాణాలు కోల్పోయిన పేద కార్మికుల కుటుంబాలను మోసం చేయవద్దు" అని హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

## భద్రాద్రి కొత్తగూడెంలో ఈగల్ ఫోర్స్ మెరుపు దాడి..

ఈ క్రమంలో ఒడిశా అడవుల నుంచి ఆంధ్రప్రదేశ్ మీదుగా ఉత్తరప్రదేశ్‌కు అక్రమంగా తరలిస్తున్న భారీ గంజాయి రవాణాను పోలీసులు అడ్డుకున్నారు. నిందితులు పోలీసుల కళ్లు గప్పేందుకు లారీలో ప్రత్యేకంగా ఒక రహస్య భాగాన్ని ఏర్పాటు చేసి అందులో గంజాయిని దాచి తరలిస్తున్నారు. అయితే చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు లారీని సోదా చేసి, దాదాపు 525 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఈ గంజాయి విలువ మార్కెట్లో సుమారు 2.62 కోట్ల రూపాయలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సంయుక్త ఆపరేషన్‌లో పోలీసులు ముగ్గురు నిందితులను ఘటనా స్థలంలోనే అరెస్ట్ చేశారు. గంజాయి రవాణాకు ఉపయోగిస్తున్న లారీతో పాటు, దానికి ఎస్కార్ట్‌గా వ్యవహరిస్తున్న ఒక పల్సర్ బైక్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు నిందితుల వద్ద ఉన్న 5 మొబైల్ ఫోన్లు, రూ.10,570 నగదును పోలీసులు సీజ్ చేశారు. ఈ కేసులో పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## వరంగల్ పర్యటనలో సందర్భంగా నితిన్ నవీన్ బిజెపి పార్టీ జాతీయ అధ్యక్షులు కు ఘన స్వాగతం పలికిన బిజెపి పార్టీ శ్రేణులు నాయకులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 29.**
యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పగిడిపల్లి టోల్ ప్లాజా దగ్గర బిజెపి పార్టీ శ్రేణులు కార్యకర్తలు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు బిజెపి పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నవీన్ వరంగల్ లో పర్యటనలో సందర్భంగా పగిడిపల్లి టోల్ ప్లాజా వద్ద వారిని సాధారణంగా ఆహ్వానించి శాలువాతో సన్మానం చేసి ఘనంగా స్వాగతం తెలిపిన బిజెపి పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం పోతంశెట్టి రవీందర్ కర్నాటి ధనంజయ సోలిపురం శ్రీకాంత్ రెడ్డి సిఎన్ రెడ్డి సందుపట్ల వెంకటేశం జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ సంఘం గ్రామం వారు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో ఫీజులతో పిడి అరికట్టాలి TGVP



**సి కె న్యూస్** అదిలాబాద్ జిల్లా లో ఇ చ్చోడా నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నూతన అడ్మిషన్ల ప్రక్రియ టెక్నో. మెమోరియల్. కాన్సెప్ట్ . స్టార్ ప్రైమ్ . తోకలు ఈకలు పెట్టుకొని స్వంత భవనాలు. పర్మిషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తా ఉంటేనే ఆ తోకలను వెంటనే కత్తిరించాలని విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేస్తా ఉన్నాం .? ప్రయత్నాలు చేసి ముగించుకున్నా పరిశీలన చేయాల్సిన విద్యాశాఖ అధికారులు తమకేమీ తెలియనట్లుగా పట్టింపు లేని ధోరణితో మొద్దు పోతున్నారా
ఈ సమావేశంలో అదిలాబాద్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మరియు రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ కోట్టూరి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థపై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలలో తరగతులు నిర్వహించడం, సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం, గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, ఫ్రీ ప్రైమరీ కి పర్మిషన్ తీసుకొని హై స్కూల్స్ నడిపిస్తున్న వైనం,తరగతి గదులలో కనీసం వెలుతురు,గాలి లేకుండా చీకటి గదులలో తరగతులను కొనసాగించడం, అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతభత్యాలకు నియమించుకోవడం లాంటి అసౌకర్యాలను విద్యార్థులకు కల్పించి లక్షల రూపాయలు డిమాండ్ చేసినా విద్యాశాఖ అధికారులు నోరు మెదపకుండా గప్ చుప్ సంబర బుడ్డి లాగ వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడిన అధికారుల నిర్లక్ష్యం వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని విద్యాహక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలి అలా నడుచుకోని ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొని తమ నిజాయితీని నిరూపించుకోవాలని వారు తెలిపారు. జిల్లా యంత్రాంగం సైతం స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు, సౌకర్యాలను పర్యవేక్షించి ప్రభుత్వానిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమం లో బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ సతీష్ నాగరాజు ఆత్మరాం రాజు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఆధ్యాత్మిక మార్గంలో మానసిక ప్రశాంతత



**సి కె న్యూస్** నెరడిగొండ మండలంలోని రోడ్డు లఖంపూర్ గ్రామంలో జరిగిన శ్రీ పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సంప్రదాయంగా ఆహ్వానం పలికారు. ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఎమ్మెల్యే గ్రామస్తులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్, మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ జడ్పీటీసీ పండరీ, నెరడిగొండ సర్పంచ్ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గులాబ్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, సర్పంచ్ విజయ్, నాయకులు అనిల్ యాదవ్, సాబ్లే సంతోష్, సుజీల్ జాదవ్, ముత్యం తదితరులు ఉన్నారు.

# బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ వ్యాఖ్యలు అర్ధరహితం..



| మాజీమంత్రి సత్యవతి రాథోడ్

**సి కే న్యూస్ ప్రతినిధి** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీమంత్రి సత్యవతిరాథోడ్ బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ..సందర్భంగా ఆమె మాట్లాడుతూ..., గిరిజనుల కోసం బీజేపీ ప్రభుత్వం చేసినది శూన్యమని, కేసీఆర్‌పై విమర్శలు చేసే నైతిక హక్కు బీజేపీ నాయకులకు లేదని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గిరిజనుల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకువచ్చింది కేసీఆర్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడం, 10 శాతం గిరిజన రిజర్వేషన్ అమలు చేయడం, గురుకుల విద్యాసంస్థలను విస్తరించడం, సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించడం, సేవాలాల్ భవన్, కొమరం భీమ్ భవన్‌ల నిర్మాణం వంటి ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. ఒక గిరిజన మహిళకు పార్టీ సభ్యత్వం ఇవ్వడం వల్ల గిరిజన అభివృద్ధి జరిగినట్లు కాదని, కేంద్రంలో పన్నెండేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ గిరిజనుల కోసం చేసిన ఒక్క గొప్ప పని చెప్పాలని సవాల్ విసిరారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ హామీని నెరవేర్చకుండా గిరిజన సంక్షేమం గురించి మాట్లాడటం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. కేంద్రప్రభుత్వ ఉద్యోగాల్లో గిరిజనులకు తగిన ప్రాధాన్యం కల్పించాలని, జీవో--3 అంశంపై వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోని పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు గిరిజనులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నాయని, ఎన్నికల సమయంలో ప్రేమ చూపించి తర్వాత పూర్తిగా విస్మరిస్తున్నాయని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ.., కేసీఆర్‌పై విమర్శలు చేసే ముందు గిరిజనుల కోసం ఆయన చేసిన సేవలను తెలుసుకుని మాట్లాడాలని బీజేపీ నాయకులకు మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ హితవు పలికారు.ఈ..విలేకరుల సమావేశంలో మహబూబాబాద్ మాజీ జెడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు, బిఆర్ఎస్ నాయకులు మాన్యుప్యాట్నీ, బొడ శ్రీనునాయక్, అల్లూరి కిషోర్ వర్మ, తుమ్మ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ఉద్యోగ భద్రత కల్పించి, పనికి తగ్గ వేతనం చెల్లించాలి



టిపియుఎస్ జిల్లా ఇన్‌ఛార్జి మారేపల్లి వెంకట్

**సి కే న్యూస్ ప్రతినిధి ఖమ్మం,** తెలంగాణ ప్రయివేట్ ఉద్యోగ సంఘం(టిపియుఎస్) జిల్లా అధ్యక్షుడిగా అప్పని శంకర్‌రావును నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇన్‌ఛార్జి మారేపల్లి వెంకట్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శంకర్‌రావు నియామకం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు సమక్షంలో జరిగినట్లు తెలిపారు. ప్రయివేట్ ఉద్యోగుల ఉద్యోగ భద్రత కోసం తమ సంఘం పోరాడుతుందన్నారు. జిల్లా అధ్యక్షులు అప్పని శంకర్‌రావు మాట్లాడుతూ ప్రయివేట్ ఉద్యోగుల పని గంటలు తగ్గించాలని, అదనపు గంటలు పని చేస్తే దానికి తగిన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనికి తగ్గ వేతనం ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, మహిళా ఉద్యోగులకు రవాణా సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రయివేట ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ సంఘం
కృషి చేస్తుందన్నారు. త్వరలోనే సంఘ సభ్యత్వాన్ని ప్రారంభించి పూర్తి స్థాయి కమిటీని ఎన్నకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వి.కోటి, సెక్రటరీ రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ రాజా రత్నం, పట్టణ కార్యదర్శి షేక్ రాజిఖ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలన్నిటినీ అమలు చేయాలి



రాష్ట్ర మహిళా సమైక్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన

**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు**
ఉస్తేల సృజన తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ఎన్నికల్లో గెలవడానికి 6 ఆరు గ్యారంటీల్లో భాగంగా అధికారం లోకి రాగానే ప్రతి మహిళకు వంటింటి సామాను తెచ్చుకోవడానికి 2500 రూపాయల ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చి గెలిచి మూడో సంవత్సరం అవుతున్నా నేటికీ అమలు చేయకపోవడంకాంగ్రెస్ పార్టీ మహిళలను మోసం చేయడమేనని తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన అన్నారు.
ఈరోజు తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య గరిడేపల్లి మండల మహాసభ గానుగబండ గ్రామంలో షేక్ ఇమాంబి అధ్యక్షతన జరిగినది.
ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గెలవడానికి మహిళలకు అనేక రకాల హామీలను ఇచ్చి ఎన్నికల అనంతరం మర్చిపోవడం పరిపాటిగా మారిందని ఆమె అన్నారు.
మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మలీశ్వరి మాట్లాడుతూ,గ్యాస్ సిలిండర్ సబ్సిడీ 500 రూపాయలు ఇస్తున్నామని చెప్పటమే గాని,ఏ ఒక్కరి ఖాతాలో కూడా గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పైసలు జమ కావడం లేదని ఆమె అన్నారు.
మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఉప్పతల కోటమ్మ మాట్లాడుతూ మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వాలు విఫలమైతే ఆ తర్వాత ఎన్నికల్లో వారికి గుణపాఠం చెప్పడానికి మహిళలు సిద్ధంగా ఉన్నారని ఆమె హెచ్చరించారు.
జిల్లా మహిళా సమాఖ్య వర్కింగ్ ప్రసిడెంట్ ఐలాపురం లక్ష్మి మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీలు అన్నిటిని నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.
మహాసభ ప్రారంభం లో మహిళా సమాఖ్య పతాకాన్నితెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో గానుగబండ గ్రామ సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య,రంగాపురం గ్రామ సర్పంచ్ కట్టాకళ్యాణి అశోక్, మహిళా సమాఖ్య నాయకురాలు కట్ట ఝాన్సీ,తాళ్ళ అనూష,కోట వెంకటమ్మ,షేక్ పీరాంబి,పోకల అనిత,గోధుముల హైమావతి,గోధుమల లక్ష్మమ్మ,రామనర్సమ్మ,పోకల జ్యోతి, పశ్రీ స్రవంతి, పోకల రమణ, రెబ్బ మల్లేశ్వరి,అక్కమ్మ తదితరులు పాల్గొన్నారు



**సి కె న్యూస్** ఈరోజు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజషా గారిని డీసీసీ ప్రసిడెంట్ ఎతీ.నరేష్ జాదవ్ గారి తో కలసి ఆదిలాబాద్ జిల్లా మథుర లాభానా సమాజ్ కమిటీ సభ్యులు కలిసి మేమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందిస్తూ మీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది జిల్లా అధ్యక్షులు సాబ్లె అమర్ సింగ్, ప్రధాన కార్యదర్శి అజడే కేవల్ సింగ్,ఉపా అధ్యక్షులు పద్వాల్
సర్దార్ సింగ్,సలహాదారులు చోపాడే సూరజ్ సింగ్, పెళ్లే హుషార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రివర్యులు గారి జూపల్లి కృష్ణారావు గారికి స్వాగతం పలికిన గద్వాల ఎమ్మెల్యేగారు

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారికి గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు...
ఎమ్మెల్యే గారి వెంట ప్రజా ప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వీరగంగాదేవి 8.వ జన్మదిన వేడుకలు

వీర గంగాదేవి ఆలయ కమిటీ చైర్మన్ వీరం రెడ్డి లక్ష్మి శంబిరెడ్డి



**గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు**
మండల పరిధిలో ఉన్న పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ మాజీ పి ఎస్ సి ఎస్ చైర్మన్ వీరం రెడ్డి లక్ష్మి శంబిరెడ్డిల ప్రథమ కుమార్తె అయిన వీరం రెడ్డి నవ్య 2013 వ సంవత్సరంలో బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించడం జరిగింది . వీరం రెడ్డి నవ్య గ్రామంలో వీరగంగా దేవిగా అవతరించి గ్రామస్తులకు పరిసర ప్రాంత ప్రజలకు కోరిన కోరికలు తీరుస్తూ అమ్మవారు ప్రత్యేక దేవతగా వెలిసి ప్రతి ఒక్కరిని ఆశీర్వదిస్తున్నారు శ్రీ వీరగంగా దేవి అమ్మవారి ఆలయం నిర్మించి ఎనిమిదవ సంవత్సరం కావున ఈరోజు వీరగంగా దేవి అమ్మవారి పుట్టినరోజు వేడుకలు ఆలయ ప్రాంగణంలో గ్రామ మాజీ సర్పంచ్ వీరగంగాదేవి దేవాలయ కమిటీ చైర్మన్ వీరశీరెడ్డి లక్ష్మి శశీబిరెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి జన్మ దినం వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో సర్వారం సింగిల్ విండో మాజీ చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి ఆలయ ప్రధాన భక్తురాలు వీరం రెడ్డి పద్మ ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ ప్రథమ మాజీ సర్పంచ్ వీరం రెడ్డి లక్ష్మి భక్తులు తదితరులు పాల్గొన్నారుద

## శివాలయ అభివృద్ధికి, లక్ష విరాళం,చేగుంట ఉపసర్పంచ్ రఫీ,



**జూన్ 30 (సీ కే న్యూస్) చేగుంట:**
చేగుంట మండలం చిన్న శివనూర్ గ్రామంలో వెలిసిన శివాలయ అభివృద్ధికి, తన వంతు సాయంగా. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేసిన చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ, గ్రామ ప్రజలు మాట్లాడుతూ
కుల మతాలకు అతీతంగా దేవాలయ అభివృద్ధికి సహకరించడం ఎంతో సంతోషకరం ఇది కుల మతాలకు నిదర్శనం. పరమేశ్వరుని అనుగ్రహం,శివకృప ఎల్లప్పుడూ వారి కుటుంబంపై ఉండాలని, వారు ఎపుడు
ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని చిన్న శివనూర్ గ్రామ ప్రజలందరి తరఫున కోరుతూ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు,

## గిరకబండ్ల ఉ బండలాగుడు పోటీలను ప్రారంభించిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి...

- బాసు హనుమంతు నాయుడు గారు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల్** :ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెర గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేసిన గిరకబండ్ల ఉ బండలాగుడు పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై,ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి, ప్రారంభించారు....
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...
రైతులందరికీ ఏరవాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు...
ఏరవాక పౌర్ణమి సందర్భంగా రైతు సంబరాలు నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు....ఎంతో సంబరంగా ఎద్దుల బండలాగుడుఉ గిరక బండ్ల పోటీలను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. సాంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించాలన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వం (బీఆర్ఎస్) వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి మరియు అన్నదాతల సంక్షేమం కోసం దేశంలోనే ఆదర్శవంతమైన ఎన్నో విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసింది అని ఈ సందర్భంగా గుర్తు చేశారు....
ఈ కార్యక్రమంలో సర్పంచు సాకి డేవిడ్, ఉప సర్పంచు బాసు గోపాల్,నూర్ పాషా,మద్దిలేటి, బాసు బొజ్జయ్య నాయుడు, రాజ్ గోపాల్,సురేష్,ఈరన్న, రాజు,తిమ్మప్ప,నాగేష్, హరికృష్ణ, వీరేష్,రంగస్వామి,చిన్న హనుమంతు,మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

## మూలపోచారం గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏటీడీవో ఆకస్మిక తనిఖీ

- మధ్యాహ్న భోజనం, రికార్డుల పరిశీలన.. నిర్వహణపై సంతృప్తి వ్యక్తం



**సి కె న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జులై 01 2026:** ఏన్కూర్ మండలంలోని మూలపోచారం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మంగళవారం వైరా గిరిజన సంక్షేమ సహాయ అధికారి (ఏటీడీవో) పి. రమేష్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, భోజన నాణ్యత, మెనూ అమలుపై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.
అనంతరం పాఠశాల ఆవరణలో పరిశుభ్రత, స్టోర్‌రూమ్‌లో నిత్యావసర సరుకుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్‌తో పాటు పాఠశాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్వహణ తీరు, అందుబాటులో ఉన్న ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.
తదుపరి ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఏటీడీవో పి. రమేష్, పీరియడ్ ప్లాన్, లెసన్ ప్లాన్, అకడమిక్ క్యాలెండర్‌ను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల విద్యా నాణ్యత పెంపునకు ప్రణాళికాబద్ధంగా బోధన కొనసాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలపై ఆరా తీశారు.
ఈ తనిఖీలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. నాగరాజు, డిప్యూటీ వార్డెన్ డి.ఎస్. నాగేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను సందర్శించిన రాష్ట్ర సోషల్ ఆడిటర్



**సి కె న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జులై 01 2026:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలను రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నియమితులైన సోషల్ ఆడిటర్ చైతన్య కుమార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వసతులు, వంటగది, తరగతి గదులు, త్రాగునీటి సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించి, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగే పాఠశాల నిధుల వినియోగంపై సమీక్ష నిర్వహించారు.
అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమైన చైతన్య కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు నెల వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సోషల్ ఆడిట్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని మరింత పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో సీఆర్పీ భూక్య లచ్చిరాం ,ప్రసాద్‌తో పాటు ఉపాధ్యాయులు చంద్రిక, నిర్మల, చైతన్య, సత్యవతి, లత, నాగమణి, సదాకోన్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి.

- ప్రజలు వాట్సాప్ లో సమస్యలను తెలిపినా పరిష్కరించాలి.
- ఇందిరమ్మ రాజ్యం ధ్యేయంగా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత.
- ప్రజా పాలనతో పౌరులకు పారదర్శక సేవలందించాలి.
- రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు గారు .




**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల్**
ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారు , గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు , అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు గారు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గారు హాజరయ్యారు.

**మంత్రి గారు మాట్లాడుతూ...**
ప్రసంగిస్తూ ప్రస్తుత సాంకేతిక యుగంలో ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, వాట్సప్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియజేసినా పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎల్లప్పుడు ప్రజలకు సేవకులుగా ఉండి పని చేస్తేనే ప్రజా పాలనకు సార్థకత ఉంటుందన్నారు. ఏ స్థాయి వ్యక్తులు తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చినా వారిని గౌరవప్రదంగా ఆహ్వానించి, సావధానంగా వారు చెప్పేది విని వాటిని వారం రోజుల్లోగా పరిష్కరించాలని పేర్కొన్నారు.
కలెక్టరేట్ నుంచి ప్రజలకు కమ్యూనికేషన్ పెరిగేందుకు హెల్ప్ డెస్క్ మాదిరి రెండు ఫోన్ నెంబర్స్ కేటాయించాలని సూచించారు. అనంతరం వివిధ శాఖల వారీగా సంబంధిత అధికారులు తమ పనితీరును, చేపట్టిన అభివృద్ధి పనులను గురించి వివరించగా మంత్రి సానుకూలంగా స్పందించారు.
భూభారతి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సంబంధిత రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను కూడా పరిష్కరించి సంబంధిత ప్రజలకు లబ్ధి చేకూరేలా పనిచేయాలని ఆదేశించారు.
వ్యవసాయ శాఖ ఈ సీజన్లో ప్రభుత్వం సూచించిన వరి వంగడాలనే రైతులు సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు. క్లస్టర్ల వారీగా ఏఈవోలు తమ పరిధిలోని రైతులకు వ్యవసాయ శాఖకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని చేరవేసేందుకు రైతుల ఫోన్ నెంబర్లతో వాట్సప్ గ్రూపులను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వ్యవసాయ రంగ విశేషాలను షేర్ చేయాలన్నారు.
జోగులాంబ గద్వాల జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆర్డీఎస్ పరిధిలోని మల్లమ్మ కుంట రిజర్వాయర్ సామర్థ్యాన్ని నాలుగైదు టీఎంసీలకు, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన గుడ్డెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 15 టీఎంసీలకు పెంచేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. అమృత్ పథకం ద్వారా జిల్లాలో చేపట్టిన తాగునీటి పనులను సకాలంలో పూర్తయ్యేలా సంబంధిత అధికారులు పనులను వేగవంతం చేయాలన్నారు.
గద్వాల జిల్లాలో అక్షరాస్యతను పెంచేందుకు ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి సామాజిక రుగ్మతల నివారణకు మహిళ, రైతు సంఘాలను భాగస్వాములను చేస్తూ ప్రజలకు అవగాహన కలిగేలా సాంస్కృతిక శాఖ ద్వారా కృషి చేస్తామన్నారు.

**జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ....**
జిల్లాలో ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేశామన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులను కల్పించడమే కాక అక్కడ సిబ్బంది మెరుగైన పని తీరు కనబరిచేలా పర్యవేక్షిస్తున్నామన్నారు.
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలను విజయవంతం చేశామన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళాలను నిర్వహించి రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను ఇప్పించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కూడా త్వరగా పూర్తి చేయించి లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయిస్తున్నామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా తమ అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని పేర్కొన్నారు.

**ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...**
గద్వాలలో రూ.10 కోట్ల నిధుల అంచనాతో నిర్మిస్తున్న ఆడిటోరియం పనులు పూర్తయ్యేందుకు అవసరమైన అదనపు నిధులను మంజూరు చేయించి త్వరలోనే ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన పనుల్లో మొదట పంపు హౌస్ ల నిర్మాణం పూర్తి చేస్తే గద్వాల పట్టణానికి పూర్తిస్థాయిలో తాగునీటిని అందించడానికి వీలవుతుందన్నారు. జిల్లాలో పునరావాస కేంద్రాల్లో నిర్వాసితులకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులతో కలిసి ముందుకెళ్తున్నానన్నారు. అదేవిధంగా ఆర్ అండ్ ఆర్ సెంటర్ లకు విలువైన వాటి తొందరగా నిధులను కేటాయించాలని కోరారు.
ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, రాష్ట్ర గొర్రెలు, ఉ మేకలు అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ సరిత, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, గద్వాల, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్లు హనుమంతు, దొడ్డప్ప, అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ ఎంపిటిసి ఆనంద్ గౌడు, సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి, నాయకులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా యాప్ ను వెంటనే రద్దు చేయాలి



అఖిల భారత రైతు కూలీసంఘం

**గరిడేపల్లి సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో యూరియా యాప్ ను రద్దు చేయాలని, విత్తనాలు, ఎరువులు రైతాంగానికి సకాలంలో అందించాలని గరిడేపల్లి తహసీల్దార్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ కార్యదర్శి మేకల కనకారావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి యూరియా యాప్ వల్ల రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందన్నారు. ఈ యాప్ ను తీసుకవచ్చి ప్రభుత్వం రైతులను కష్టాలోకి నెట్టారని తెలియజేశారు. రైతులందరూ చదువుకున్న వారు కాదని, అందరికీ స్మార్ట్ ఫోన్లు అందుబాటులో లేవని, ఉన్న వాటిని కూడా ఆపరేటింగ్ చేయటం సరిగ్గా తెలియనటువంటి స్థితిలో రైతాంగం ఉన్నదన్నారు. ఇలా అనేక రకాల కారణాల మూలంగా రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి కొనసాగుతుందని అన్నారు.అందుకే యాప్ ను ఎత్తివేసి యూరియా ను సరఫరా చేయాలని, అట్లాగే రైతాంగానికి విత్తనాలు ఎరువులను సకాలంలో అందించాలని రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తగిన చొరవ చూపాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం డివిజన్ నాయకులు దూద్యా, చనగాని పెద్ద సాంబయ్య, కారింగుల సైదులు, చింతమళ్ళ అంజయ్య, వి నరసింహారావు, సిహెచ్ పర్వతాలు, లక్ష్మయ్య, గండు నాగేష్, జీలకర్ర ముత్తయ్య,నర్సయ్య, నెమ్మది బిక్షం, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచ సహకార సంఘాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ -- యూరియా యాప్ వినియోగంపై సమీక్ష





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని : నాగులవంచ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్)ను మంగళవారం జిల్లా కలెక్టర్, జిల్లా సహకార అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, మండల రెవెన్యూ అధికారి (తహసీల్దార్), మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ), అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీ సందీప్ కుమార్ సందర్శించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంఘంలో రైతులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ముఖ్యంగా యూరియా యాప్ ద్వారా రైతులు ఎలాంటి విధానంలో యూరియాను కొనుగోలు చేస్తున్నారనే అంశంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. యాప్ వినియోగం, రైతుల నమోదు, ఎరువుల పంపిణీ ప్రక్రియపై అధికారులతో పాటు సంఘ ప్రతినిధులతో చర్చించారు.
సంఘ అధ్యక్షులు శ్రీ నల్లమోతు శేషగిరిరావు , సంఘ కార్యదర్శి శ్రీనివాసరావు కలెక్టర్‌కు సంఘ కార్యకలాపాలు, యూరియా సరఫరా విధానం, రైతులకు అందిస్తున్న సేవల గురించి వివరించారు. అనంతరం సంఘ రికార్డులను పరిశీలించిన అధికారులు, పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి...

- ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ...
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామిరెడ్డి



**పెబ్బేరు జూన్30 (సి కే న్యూస్)** పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీని సర్పంచ్ స్వరాజ్యం బాబురెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామిరెడ్డి,బీఎల్ఓ రాఘవేంద్ర,బీఎల్ఏ దామోదర్ మంగళవారం ప్రారంభించారు. ఫారాల పంపిణీ సక్రమంగా చేపట్టి, అర్హులైన ఓటర్లు జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని బీఎల్వోలకు వారు సూచించారు.ఇచ్చిన దరఖాస్తులను త్వరగా పూర్తి చేసి ఇవ్వాలని వారికి సూచించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామిరెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసు కోవాలని అర్హులైన ఓటర్లు జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని బీఎల్ఓ,కు సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో నాయకులు బీసన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై జి నరేష్ ని సన్మానించిన:: నాగిలిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు .



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** నూతనంగా చింతకాని మండలానికి వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ +. నరేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో సత్కరించినారు..
ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పగడాల రాధాకృష్ణమూర్తి, చింతకాని పిఎసిఎస్ అధ్యక్షుడు కొండపల్లి శేఖర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చాట్ల రాజశేఖర్, జోనల్ ఇన్చార్జ్ పంది.మురళి, సీనియర్ నాయకులు నాగుల్ పాషా తదితరులు పాల్గొన్నారు..

06 CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక
బుధవారం | తెలంగాణ
1 జులై 2026
cknews@gmail.com
GENERAL NEWS
Follow: @cknews

# కుల వ్యవస్థ సమాజానికి సవాళ్లు

- తాసిల్దార్ బాల్ లక్ష్మి ఆదేశాల మేరకు





**జూన్ 30 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండలంలోని చిట్టోజీ పల్లి, గ్రామంలో మంగళవారం నాడు చేగుంట తహసిల్దార్ బల్ లక్ష్మి, ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ మద్ది లక్ష్మి నర్సయ్య ఆధ్వర్యంలో గ్రామంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ మాట్లాడుతు, మీ గ్రామంలో కానీ ఎక్కడైనా ఎస్సీ అనే కులస్తులను కులం పేరుతో దూషించిన, అలానే గుడిలో రాకుండా అడ్డుపడిన, వారి పైన, ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేస్ కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు, గ్రామంలో ఎవరైనా కులాంతర వివాహం చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం తరుపున 50 వేల రూపాయలు నగదు., విదేశీ చదువుల. కొరకు రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది, ఈ కార్యక్రమం లో మండల్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, వార్డెన్ రమేష్,గ్రామ సెక్రెటరీ, గ్రామ రెవిన్యూ ఆఫీసర్ సైదైయ్యా, గ్రామ సర్పంచ్ లక్ష్మీ నర్సయ్య,ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట



**సికే న్యూస్ కొల్చారం నర్సాపూర్:**మెదక్ జిల్లాకొల్చారం మండలం అంసాంపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా శ్రీ రేణుకా మాత ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన చేసి కళ్యాణ మహోత్సవానికి గౌడ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

అమ్మవారి దర్శనం అనంతరం గౌడ సంఘం సభ్యులు ముఖ్యఅతిథిగా హాజరైన ఆవుల రాజిరెడ్డి గారిని చాలువతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యుల అభ్యర్థన మేరకు నూతన గుడి నిర్మాణ సందర్భంగా తన వంతు సహాయంగా కొంత ఆర్థిక సహాయం గుడి నిర్వాహకులకు అందించడం జరిగింది

# శివాలయ అభివృద్ధికి, లక్ష విరాళం,చేగుంట ఉపసర్పంచ్ రఫీ,



**జూన్ 30 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండలం చిన్న శివనూర్ గ్రామంలో వెలిసిన శివాలయ అభివృద్ధికి, తన వంతు సాయంగా. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేసిన చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ, గ్రామ ప్రజలు మాట్లాడుతూ

కుల మతాలకు అతీతంగా దేవాలయ అభివృద్ధికి సహకరించడం ఎంతో సంతోషకరం ఇది కుల మతాలకు నిదర్శనం. పరమేశ్వరుని అనుగ్రహం,శివకృప ఎల్లప్పుడూ వారి కుటుంబంపై ఉండాలని, వారు ఎపుడు ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని చిన్న శివనూర్ గ్రామ ప్రజలందరి తరపున కోరుతూ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు,

# యూరియా యాప్ ద్వారా రైతులకు పారదర్శకంగా యూరియా సరఫరా... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు.. వానాకాలం పంటసాగు కు కావలసిన యూరియా కు కొరత లేదు
- చింతకాని మండలంలోని ఎరువుల గోడౌన్లు, విక్రయ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. జిల్లాలోని అన్ని సహకార సంఘాల గోడౌన్లలో, సేల్ పాయింట్లలో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా పర్యవేక్షణ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాకు 18832.34 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకోగా, పాత నిల్వలను కలుపుకొని 24903.7 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో వచ్చిందన్నారు. ఇప్పటి వరకు 6071.13 మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకం అయినట్లు కలెక్టర్ అన్నారు.

మంగళవారం చింతకాని మండలం లోని నాగులవంచ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎరువుల గిడ్డంగులు, విక్రయ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్లలో నిల్వ ఉన్న యూరియా, ఇతర ఎరువులను పరిశీలించి, స్టాక్ వివరాల రిజిస్టర్ లో పొందుపరచిన వాటికి అనుగుణంగా నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని ఎరువుల బస్తాలు వచ్చాయి.. ? ఎన్ని పంపిణీ చేశారు.. ? ఇంకనూ ఎంత పరిమాణంలో నిల్వలు రావాల్సి ఉంది తదితర వివరాలను వ్యవసాయశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూరియా బుకింగ్ యాప్ పనితీరును కలెక్టర్ స్వయంగా రైతుల మొబైల్ ఫోన్ లో పరిశీలన చేసి యాప్ వల్ల సమకూరే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన మేరకు పూర్తి స్థాయిలో ఎరువుల నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, యూరియ లభ్యత పై రైతులు ఆందోళనకు గురి కావద్దని సూచించారు. మన రాష్ట్రంలో అమలు అవుతున్న యూరియా బుకింగ్ యాప్ విధానాన్ని ఇతర రాష్ట్రాలకు మోడల్ గా నిలిచిందన్నారు.ఎరువులు పక్కదారి పట్టకుండా, పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా యూరియా పంపిణీకి బుకింగ్ యాప్ దోహదపడుతుందని, దీని విషయంలో రైతులు అపోహలకు గురి కావద్దని సూచించారు. జిల్లాతో పాటు మీ మండలంలో ఉన్న స్టాక్ వివరాలు కూడా యాప్ లో తెలుస్తాయని తెలిపారు.అదేవిధంగా యూరియా కు ప్రత్యామ్నాయ గా నానో యూరియా వాడకం వల్ల కలిగే లాభాలపై రైతులకు అవగాహన ఉండాలన్నారు. ప్రయోగాత్మకంగా కొంత పరిమాణంలో నానో యూరియాను వినియోగించి ఫలితాలను స్వయంగా పరిశీలించాలని రైతులకు సూచించారు. రైతులను నానో యూరియా కొనాలని డీలర్లు, బలవంతం చేయవద్దని, వారు కోరిన ఎరువులు మాత్రమే అందించాలని, ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. లిరైతులు పంటల అవసరంమేరకు మాత్రమే మోతాదుకు మించకుండా ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగించే విధంగా, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య, జిల్లా సహకార శాఖ అధికారి గంగాధర్, చింతకాని మండల తహసీల్దార్ బాజ్జీ ప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాసరావు,ఏవో మానస , ఏవో డి కళ్యాణి, సొసైటీ చైర్మన్ నల్లమోతు శేషగిరిరావు, జజూా యాలమూడి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి 1 వ, వార్షిక ఉత్సవంలో, దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి



**ఆహ్వానించిన గ్రామ సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు**

**జూన్ 30 (సీ కే న్యూస్) చేగుంట :**

వడియారం గ్రామంలోని నూతనంగా వెలసిన పెద్దమ్మతల్లి మొదటి వార్షికోత్సవంలో ముఖ్య అతిథులుగ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు, పెద్దమ్మ తల్లి, వడియారం గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న పెద్దమ్మ తల్లి దేవాలయ మొదటి వార్షికోత్సవలలో ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం చెరుకు శ్రీనివాస్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని, వారు మాట్లాడుతూ, దుబ్బాక నియోజకవర్గ ప్రజలు వడియారం గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలు, సిరి సంపదలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్, వడియారం గ్రామ సర్పంచ్ సాయికుమార్ గౌడ్, ఉప సర్పంచ్ వాడు మెంబర్స్, చేగుంట ఉపసర్పంచ్ రఫీ, ముగులయ్య, నీలం రెడ్డి, మాజీ సర్పంచ్ కాశబోయిన భాస్కర్, కాంగ్రెస్ నాయకులు సంద్రుగు సతీష్, సంద్రుగు శ్రీకాంత్, అయిత పరంజ్యోతి, కౌంశెట్టి సతీష్, నలీల్ గౌడ్, నదీమ్, పుర్ర ఆగం, రాజేష్, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# పూర్వ జిల్లా విద్యాధికారి, ప్రస్తుత డైట్ ప్రిన్సిపాల్ కి, తపస్ సన్మానం

**జూన్ 30 (సీ కే న్యూస్) చేగుంట** :మెదక్ జిల్లా మాజీ విద్యాధికారి ప్రస్తుత డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాధా కిషన్ ని చేగుంట మండల కేంద్రంలోని తపస్ కార్యాలయంలో ఈరోజు పదవి విరమణ సందర్భంగా వారిని తపస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ డాక్టర్ రాధా కిషన్ స్కూల్ అసిస్టెంట్ గా, డైట్ లెక్చరర్ గా, మూడు జిల్లాల లో డైట్ ప్రిన్సిపాల్ గా,సిరిసిల్ల, మెదక్ జిల్లాల విద్యాధికారిగా అనేక సేవలందించి, అనేకమంది విద్యార్థులను గొప్ప వ్యక్తులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర వహించారని, మెదక్ జిల్లా విద్యాధికారిగా మెదక్ జిల్లా విద్యార్థుల అభివృద్ధికి కృషి చేశారని వారన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్,



కృష్ణమూర్తి, తపస్ జిల్లా ఉపాధ్యక్షులు బాల్ శెట్టి రేఖ, దేవానంద్, సురేందర్, యాదగిరి, జిల్లా కార్యదర్శి సుమతి, మంజులత,ప్రశాంత, పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, సిఆర్పి రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# 21 వ, బ్రహ్మోత్సవ వేడుకలో



**కాంగ్రెస్ పార్టీ దుబ్బాక ఇంచార్జీ శ్రీనివాస్ రెడ్డి**

**జూన్ 30 (సీ కే న్యూస్) చేగుంట**

చేగుంట పట్టణ కేంద్రంలో శ్రీ కన్యకా పరమేశ్వరి 21 వ, వార్షికోత్సవాలలో ముఖ్యఅతిథిగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు, వారిని ఆలయ కమిటీ అధ్యక్షులు శాలువాతో సన్మానించారు, అనంతరం వారు మాట్లాడుతూ చేగుంట గ్రామ ప్రజలు మండల ప్రజలు వారు కోరుకున్నట్టుగా ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుతూ ఈ సంవత్సరం దేవుడు మంచి వర్షాలు కురిపించి రైతులంతంగా సంతోషంగా ఉండాలని వారూ కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తొడుపునూరి నగేష్, ఆలయ కమిటీ సభ్యులు,చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్, చేగుంట ఉప సర్పంచ్ రఫీ, చేగుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద్రగు సతీష్, అయిత పరంజ్యోతి, ఉప సర్పంచ్ నగేష్ గుప్తా, శ్రీను గుప్తా, రాజేష్, నలిన్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీడీవో ఆఫీస్ లో వాహనాలు



**సి కె న్యూస్ కొల్చారం నర్సాపూర్ :**మెదక్ జిల్లా కొల్చారం మండలం లో ఎంపీడీవో ఆఫీస్ ముందు వాహనాలకు అండగా మారిన ఎంపీడీవో ఆఫీస్ ఒకవైపు పార్కింగ్ ఉన్నప్పటికీ ఇట్లా అక్కడ కారు పార్కింగ్ చేయవలసింది పోయి ఆఫీస్ ముందు పార్కింగ్ చేసి ఇస్తా రాజ్యాంగ వ్యవహరిస్తున్న ఎంపీడీవో ప్రజలకు నిలబడుతుంది పోయి కార్లకు ఇదేనా ఒక మండలానికి అధికారుల ప్రజలకు ఇచ్చే మర్యాద ఇదేనా గత కొన్ని రోజుల క్రితం నాన్న అవైలబుల్ సర్టిఫికెట్ గురించి వెళ్లినప్పటికీ సైట్ ఓపెన్ అయితే లేదని ఎంపీడీవో చెప్పినప్పటికీ పక్క మండలానికి వెళ్తే అక్కడ సైట్ ఓపెన్ అవుతుంది అని వస్తే అచ్చిన నిలబడి ఎన్ని రోజులకు లాగిన్ చేశారు ప్రజా సమస్యలు పట్టించుకోని ఎంపీడీవో ఇందిరమ్మ ఇండ్లలో వచ్చినప్పుడు గిట్ల పేదవారికి అర్హుడు అయినప్పటికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాల్సింది పోయి ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు కొన్ని గ్రామాల సర్పంచులు ఎన్నిసార్లు ఎంపీడీవో ఆఫీస్ చుట్టూ తిరిగినా గాని ఎక్కడున్నా ఫైల్ అక్కడనే ఉంటున్నాయి వెంటనే ఒక అప్లికేషన్ ఇచ్చి నెలలు తినిపించుకుంటున్నారు



# కుల వ్యవస్థ సమాజానికి సవాళ్లు

- తాసిల్దార్ బాల్ లక్ష్మి
- ఆదేశాల మేరకు
- సివిల్ రైట్స్ కార్యక్రమం



**జూన్ 30 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండలంలోని చిట్టోజీ పల్లి, గ్రామంలో మంగళవారం నాడు చేగుంట తహసిల్దార్ బల్ లక్ష్మి, ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ మద్ది లక్ష్మి నర్సయ్య ఆధ్వర్యంలో గ్రామంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ మాట్లాడుతు, మీ గ్రామంలో కానీ ఎక్కడైనా ఎస్సీ అనే కులస్తులను కులం పేరుతో దూషించిన, అలానే గుడిలో రాకుండా అడ్డుపడిన, వారి పైన, ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేస్ కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు, గ్రామంలో ఎవరైనా కులాంతర వివాహం చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం తరుపున 50 వేల రూపాయలు నగదు., విదేశీ చదువుల. కొరకు రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది, ఈ కార్యక్రమం లో మండల్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, వార్డెన్ రమేష్,గ్రామ సెక్రెటరీ, గ్రామ రెవిన్యూ ఆఫీసర్ సైదైయ్యా, గ్రామ సర్పంచ్ లక్ష్మీ నర్సయ్య,ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# వ్యవసాయం అంటే పండగలా తీర్చిదిద్దుతాం... రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.రాష్ట్రంలో వ్యవసాయం అంటే పండగలా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని శిల్పకళా వేదిక నుండి రైతు భరోసా లో భాగంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమానికి హాజరై, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వాకాటి శ్రీహరి, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోని రైతు వేదికల ద్వారా జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఇట్టి కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో రాష్ట్రంలోని అన్ని రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం చేయగా, చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అధికారులు, రైతులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, రాష్ట్రంలో వ్యవసాయం అంటే పండుగలా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న అనాలోచిత నిర్ణయాల కారణంగా రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితులను ఒక్కొక్కటిగా సరి చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ లో భాగంగా 25 లక్షల 35 వేల మంది రైతులకు 20 వేల 677 ఓట్ల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందని, రైతు భరోసాలో భాగంగా సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయల పెట్టుబడి సాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు 27 వేల కోట్ల రూపాయల రైతు భరోసా రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, ప్రస్తుతం 9 వేల కోట్ల రూపాయలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మొత్తంగా 36 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కొరకు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగానికి 30 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, 4 వేల కోట్ల రూపాయల బోనస్, 2 వేల కోట్ల రూపాయలతో పనిముట్లు, రైతు భీమా పథకం కొరకు 3 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. పౌర సరఫరాల సంస్థ ద్వారా రైతుల వద్ద నుండి 2 లక్షల 88 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 80 వేల కోట్ల రూపాయలు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేశామని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 1 లక్ష 75 వేల కోట్ల రూపాయలు వ్యవసాయ రంగం కోసం ఖర్చు చేయడం జరిగిందని, సరాసరి ప్రతి నెల 6 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. నష్టాలలో ఉన్న రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను 1 వేయి కోట్ల లాభాలలోకి తీసుకురావడం జరిగిందన్నారు. సింగరేణి, విద్యుత్, ఆర్థిక, వ్యవసాయ రంగాలను అభివృద్ధి చేయడం జరిగిందని, రెవెన్యూ శాఖలో భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళల సంక్షేమంలో భాగంగా మహాలక్ష్మి పథకంలో రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి ఇప్పటివరకు 11 వేల కోట్ల రూపాయలు ఆర్ టి సి సంస్థకు చెల్లించామని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా సౌర విద్యుత్ ప్లాంట్ల నిర్వహణ, పెట్రోల్ బంకులు నడిపించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, లిహైదరాబాద్ లోని ఐ.టి. సంస్థల మధ్య 1 వేయి కోట్ల రూపాయల భూమిని ఇందిరా మహిళ భవన్ కు కేటాయించి స్వయం సహాయక సంఘాల ద్వారా 150 షాపులు ఏర్పాటు చేసి నిర్వహణకు అవకాశం కల్పించడం జరిగిందని, రాష్ట్రంలో దాదాపు 8 వేల స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఒకేసారి సమావేశం నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రాలలో ఇందిరా మహిళా శక్తి భవనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా గ్రూప్ 1 నిర్వహించి 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందించడం జరిగిందని, గ్రూప్ 2 లో 1 వేయి 100 మంది, అన్ని ప్రభుత్వ శాఖలలో దాదాపు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించి కాలానుగుణంగా దిగుబడి వచ్చే పంట సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజా ప్రభుత్వమని, ప్రతి రంగానికి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

నాగులవంచ రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ దివాకర్ తో పాటు మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి, జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ఏవో మానస, ూజూ డి. కళ్యాణి అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నాగులవంచ రైతు వేదికలో రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం.

**పాల్గొన్న తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు.**

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :చింతకాని మండల పరిధిలోని నాగులవంచ రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టి.ఎస్., ఐఏఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజాప్రతినిధులు, చింతకాని మండలానికి చెందిన అన్ని శాఖల అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్షంగా వీక్షించి, రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని అనుసరించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

ఈ కార్యక్రమంలో తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పాల్గొని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు వ్యవసాయ రంగ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు, చింతకాని మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ మారేమ్మ దేవాలయంలో పోతుల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కంటి అద్దాల పంపిణీ

**వృద్ధుల సమక్షంలో పోతుల ఫ్యామిలీ జన్మదిన వేడుకలు**



గోరంట్ల, జూన్ 30 సి కే న్యూస్ :గోరంట్ల మండలం నార్సింపల్లి గ్రామపంచాయతీ బాలన్న గారిపల్లికి చెందిన సమాజ సేవకుడు పోతుల రామకృష్ణారెడ్డి, ఆయన సతీమణి పోతుల నాగరత్నమ్మ జన్మదిన వేడుకల సందర్భంగా మంగళవారం నిర్వహించ బోతున్నారు అందులో భాగంగా ఒక్కరోజు ముందుగా మంగళవారం గోరంట్ల మేజర్ పంచాయతీ గుమ్మయ్యగారి పల్లిలో వెలసిన శ్రీ మారెమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో గోపూజతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన వృద్ధులకు గోరంట్ల పట్టణంలోని ఆరోమ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. పోతుల రామకృష్ణారెడ్డి తన సొంత నిధులతో 15 మంది వృద్ధులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం పోతుల రామకృష్ణారెడ్డి వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అలాగే శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ సహకారంతో ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజు స్వామి ఆలయ కమిటీ తరపున పోతుల రామకృష్ణారెడ్డిని శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజు స్వామి, పోతుల రామకృష్ణారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పుటక శంకర్, సాయినాథ్ రెడ్డి, ఎస్ఎస్ఎఫ్ లక్ష్మీనారాయణ, ఆర్ఎస్ఎస్ ఖండ కార్యవాహక హరినాథ్ రెడ్డి, గురువిరెడ్డి తదితరులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పంపనూరు క్షేత్ర అభివృద్ధికి తొలి విరాళం అందజేసిన పరిటాల సునీత



- మొదటి విడతగా రూ.6.70కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- దాతల విరాళాల సేకరణను ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- ఎలాంటి అవకవతలకు తావు లేకుండా స్కానర్ ఏర్పాటు
- మొదటి రోజే రూ.10లక్షల విరాళాలు.. ప్రత్యేకంగా అభినందించిన సునీత

రాప్తాడు, జూన్ 30, సి కే న్యూస్ :జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆత్మకూరు మండలం పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తొలి విరాళాన్ని అందజేశారు. వేలాది మంది భక్తులతో నిత్యం ఆధ్యాత్మిక వాతావరణం కనిపించే పంపనూరు క్షేత్రంలో పలు భవనాల నిర్మాణం, ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టాలని చాలా రోజుల నుంచి ప్రతిపాదన ఉంది. అయితే ఇందుకు భారీ స్థాయిలో నిధులు కావాల్సి ఉందని ఆలయ అధికారులు, అర్చకులు, గ్రామస్థులు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లారు. ఆమె వెంటనే దేవాదాయశాఖ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సునీత చొరవతో ప్రభుత్వం రూ.14.20 కోట్లు నిధులను మంజూరు చేసింది. మొదటి విడతగా 6కోట్ల 70లక్షల రూపాయలు విడుదల చేస్తూ పనులు ప్రారంభించడానికి అనుమతులిచ్చింది. ప్రస్తుతం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులకు మ్యాచింగ్ గ్రాంట్ క్రింద మొదటి విడతగా 1కోటి 34 లక్షలు అవసరం ఉన్న నేపథ్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. ఆలయ అభివృద్ధి కోసం మొదటి విరాళాన్ని ఎమ్మెల్యే సునీత అందజేశారు. ఆలయం కోసం దాతలు, ప్రజలు ముందుకొచ్చి తమ వంతు విరాళాలు అందించడం ప్రారంభించారు. అయితే ఇందులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నేరుగా దేవాలయానికి సంబంధించిన అకౌంట్ లో జమ అయ్యేలా స్కానర్ ద్వారా చెల్లింపులు చేపట్టారు. ఈ స్కానర్ ద్వారా ఎమ్మెల్యే సునీత తొలి విరాళాన్ని అందించారు. తొలి రోజే రూ.10లక్షల రూపాయలు విరాళాల్ని దాతలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాతలను ప్రత్యేకంగా అభినందించారు. విరాళాలు నేరుగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి బ్యాంకు ఖాతాకు జమయ్యేలా చేశామన్నారు. మన దేవాలయాన్ని మనమే అభివృద్ధి చేసుకునే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. త్వరలోనే ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని.. ఆలయ ప్రాశస్త్యం కాపాడుతూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఉండే విధంగా పనులు జరుగుతాయని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## న్యాయవాదులను కించపరిచే విధంగా జెసి మాట్లాడితే సహించేది లేదు

### కోర్టు విధులు బహిష్కరించిన న్యాయవాదులు

పెనుకొండ, జూన్ 30 సి కే న్యూస్ :న్యాయవాదులు మంగళవారం తమ విధులను బహిష్కరించారు, రెండు రోజుల క్రితం తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే మాజీ మున్సిపల్ చైర్మన్ జె,సి,ప్రభాకర్ రెడ్డి, మీడియా సమావేశంలో న్యాయవాదుల మీద నోటికొచ్చినట్లు భూతులు మాట్లాడారు అని, న్యాయవాదులకు చదువురాదని, 420 లని,కబ్జాదారులని పనికిమాలిన వ్యక్తులని న్యాయవాదులను కించపరిచే విధంగా మాట్లాడడం జరిగింది అని దీంతో ఖండిస్తూ అతనిపై పోలీసులు కేసు నమోదు చెయాలన్న డిమాండు తో మంగళవారం పెనుకొండలోని బార్ అసోసియేషన్ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి జెసి ప్రభాకర్ రెడ్డి, న్యాయవాదులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అలాగే తన పై ఉన్న కేసులు న్యాయవాదులే కేసులు వాధించాలి, న్యాయవాదులపై ఆధారపడిన వ్యక్తి వాళ్లనే కించపరిచే విధంగా నీచంగా మాట్లాడం సబబు కాదని, తను భేషరతుగా క్షమాపణ చెప్పకపోతే న్యాయవాదులు అందరూ కలిసికట్టుగా



ఉద్యమం చేపడతామని తెలిపారు.తను సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండి, నోటికి అదుపు లేకుండా కించపరిచే విధంగా భూతులు మాట్లాడటం తగదు అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాల్మీకి శ్రీనివాసులు, సీనియర్ న్యాయవాది, నాగరాజు, శ్రీనివాసులు, శర్మ, నాగార్జున, నాగిరెడ్డి రాయల్ అశ్వర్థ నారాయణ, బాలాజీ, హరి, జావిద్,విక్రాంతనాయక్ మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఘనంగా పరిగి ఎంపీడీఓ రెడ్డప్ప పదవీ విరమణ సన్మాన మహోత్సవం



పరిగి, జూన్ 30, సి కే న్యూస్ :శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. రెడ్డప్ప మంగళవారం 40 సంవత్సరమల సర్వీస్ ను పూర్తి చేసుకొని పదవీ విరమణ సందర్భముగా పదవీ విరమణ వీడ్కోలు సభ మంగళవారం పరిగి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ భవనము నందు ఘనంగా జరుపు కొన్నారు.ఎంపిడిఓ రెడ్డప్ప దంపతులకు శాలువాలు కప్పి పూలహారాలు, బోకేలతో ఘన సన్మానం చేశారు. హృదయపూర్వక పదవి విరమణ శుభాకాంక్షలనీ, శేషాజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో కొనసాగాలని మనస్ఫూర్తిగా సభికులు కోరారు.పదవీ విరమణ వీడ్కోలు సభకు తహసిల్దార్ హసీనా సుల్తానా, బీచగాని పల్లి సర్పంచ్ బాలాజీ, ఎంపీటీసీ సభ్యులు,ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతి అభివృద్ధి అధికారులు – సిబ్బంది, స్వర్ణ గ్రామ సిబ్బంది, ఎంజీ ఎన్ ఆర్ జీ ఎస్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు సిబ్బంది ,బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం. గుండుమల



అమరాపురం జూన్ 30 సి కే న్యూస్ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశం కనిపించడమే ఓటమి ప్రభుత్వము యొక్క ధ్యేయమని, నియోజకవర్గంలో చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. మంగళవారం అమరాపురం వెలుగు కార్యాలయం ముందు రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో రామారావు, తాసిల్దార్ హనుమంతు, ఆర్ ఐ విన్సెంట్ పాల్ ఆధ్వర్యంలో సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని వివిధ కంపెనీల గురించి నిరుద్యోగులకు వివరించారు నిరుద్యోగ యువతీ యువకులు పదవ తరగతి, ఇంటర్, ఐ,టి,ఐ, డిప్లమా, డిగ్రీ ,బీ.టెక్, పీ.జీ , చదివినవారు ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యువ నాయకులు నారా లోకేష్ బాబు, ఆధ్వర్యంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు అనుబంధ రంగాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చదువుకొని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని ప్రజలు గుర్తించాలనిముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో కంపెనీల పెట్టుబడులు వరద కొనసాగుతుందన్నారు. ఈ జాబ్ మేళ ను నిరుద్యోగ యువతీ యువకులు సత్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుళ కంపెనీ నుంచి వచ్చిన ప్రతినిధులు స్కిల్ డెవలప్మెంట్ అధికారులు ఎంపిటివోఎం ఎమ్మార్వో కార్యాలయం సిబ్బంది ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్ ను కలిసిన సమన్వయకర్త దీపికా



హిందూపురం, జూన్ 30, సి కే న్యూస్ : వైఎస్సార్ సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిను మంగళవారం తాడేపల్లిలో నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా హిందూపురం ప్రాంతానికి చెందిన వైసీపీ నాయకులు కార్యకర్తలను తీసుకు వెళ్లి ఆమె వైఎస్ జగన్ ను కలిపించారు. నియోజకవర్గానికి సంబంధించి పలు విషయాలు ఆమె అధినేత దగ్గర ప్రస్తావించారు. ధైర్యంగా ప్రభుత్వం పై పోరాటం చేసి ప్రజలకు అండగా నిలవాలని వైఎస్ జగన్ సూచించారు.



# బీ రెడీ ఫర్.. టాక్సిక్ లేడీ గ్యాంగ్


కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా చేస్తున్న అవైటెడ్ సినిమా "టాక్సిక్". దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తెరకెక్కించిన బోల్డ్ యాక్షన్ డ్రామా కోసం క్లాస్, మాస్ ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే సినిమాలో అనేకమంది హీరోయిన్లు ఉన్నారు. కీయారా అద్వానీ, రుక్మిణి వసంత్, నయనతార, హుమా ఖురేషి, తారా సుతారియాలాంటి బ్యూటీలు ఈ భారీ ప్రాజెక్ట్‌లో నటించారు. అయితే ఇంతమంది హీరోయిన్లు ఎందుకు? వీరేం చేస్తారు? అనే దానికి సమాధానమిచ్చేందుకు యష్ టైం ఫిక్స్ చేసాడు. జూలై 1 ఉదయం 11 గంటల 33 నిమిషాలకి రివీల్ చేస్తున్నట్టు కన్ఫర్మ్ చేశారు. సో సినిమాలో అంతమంది హీరోయిన్లు, ఇతర లేడీస్ ఎందుకు? అన్నదానికి నేడే క్లారిటీ వస్తుంది. ఇక ఈ సినిమాకి రవి బస్రూర్ సంగీతం సమకూరుస్తున్నాడు. అలాగే కేవిఎన్ ప్రొడక్షన్స్, యష్ నిర్మాణం వహించారు. అలాగే పాన్ ఇండియా లెవెల్లో సినిమా ఆగస్ట్ 28న విడుదల కాబోతోంది.

# నా పాత్ర ఆశ్చర్యపరుస్తుంది!

ప్రేక్షకులు చూసి ఆశ్చర్యపోయేలా, నటిగా నేనెంతో గర్వపడేలా చేసే పాత్రనే 'నాగబంధం'లో చేశానంటోంది కథానాయిక నభానటేశ్. 'ఇస్మార్ట్ శంకర్' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్న ఈమె ఆ తర్వాత క్రమం తప్పకుండా అవకాశాల్ని సొంతం చేసుకుంటూ తెరపై మెరుస్తోంది. ఇటీవల 'నాగబంధం'లో ఓ కథానాయికగా నటించింది. విరాట్‌కర్ణ కథానాయకుడిగా... అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జులై 3న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా నభా నటేశ్ హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు. "నేను నటించిన ఓ అరుదైన సినిమా 'నాగబంధం'. ఇందులో పార్వతి అనే వేద విద్యార్థిని పాత్రలో కనిపిస్తా. తన కుటుంబం కోసం, ప్రేమ కోసం ఎంతవరకైనా పోరాడే ఆ పాత్ర కథకు కీలకం. ప్రేక్షకుల్ని ఆశ్చర్యానికి గురిచేసే ఆ పాత్ర చుట్టూనే కథ తిరుగుతుంది. ఇలాంటి పాత్రలు మళ్లీ మళ్లీ చేయాలనుకున్నా వచ్చేవి కాదు. దర్శకుడు అభిషేక్ నామా ఈ కథ చెప్పిన తీరు, ఆయన విజన్ వినగానే నేను ఇందులో భాగం కావాలని నిర్ణయించుకున్నా. ఈ సినిమాని థియేటర్లలో చూసేందుకు ప్రేక్షకుల్లాగే నేనూ ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నా".

"నేను పోషించిన పార్వతి పాత్ర కోసం సిద్ధం కావడానికి రోజూ రెండు గంటలు సమయం పట్టేది. ప్రతి కాస్ట్యూమ్ విషయంలో ఎంతో జాగ్రత్త తీసుకోవల్సి వచ్చేది. నమోరే... పాటతోపాటు మరో జానపద గీతం కూడా చేశా. ఈ రెండు పాటలు విజువల్‌గా చాలా ఘనంగా ఉంటాయి. ఐదువేల మంది డ్యాన్సర్లతో నమోరే.. పాటని తెరకెక్కించిన విధానం, తెరపైన ఆ పాట సాగే విధానం చూసి అందరూ ఆశ్చర్యపోతారు. అలాంటి పాటలో నటించడం ఓ నటిగా నాకూ చాలా కొత్త అనుభవం. ఈ సినిమా కోసం దాదాపు 10 సెట్స్ నిర్మించారు. అనంత పద్మనాభ స్వామి ఆలయ సెట్ నిజమైన ఆలయాన్ని తలపిస్తుంది. అక్కడ చిత్రీకరణ జరిగినన్ని రోజులూ మేమంతా నియమాలతో పనిచేశాం. పూర్తిగా శాకాహారమే తిన్నాం. రోజూ పూజ తర్వాతే అక్కడ చిత్రీకరణ మొదలయ్యేది. ఈ సినిమా నిర్మాణం, ప్రచారం నిర్మాతల అభిరుచికి అద్దం పడుతుంది. కథానాయకుడు విరాట్‌కర్ణ ఎంతో తపన ఉన్న నటుడు. ఆయనకి ఇది రెండో సినిమానే అయినా ఎంతో అనుభవం ఉన్నట్టుగా నటించారు అంటూ చెప్పుకొచ్చింది నభా.






# ప్రభాస్ "ఫౌజీ"నుంచి సాలిడ్ అప్డేట్ రెడీ!?

పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా ఇప్పుడు చేస్తున్న అవైటెడ్ సినిమాల్లో దర్శకుడు హను రాఘవపూడి కాంబినేషన్‌లో చేస్తున్న భారీ పీరియాడిక్ ప్రాజెక్ట్ "ఫౌజీ" ఒకటి. అభిమానులు ఎగ్జైటెడ్‌గా ఉన్న ఈ సినిమా షూటింగ్ చాలాకాలంగా జరుగుతూ వస్తుంది. మేకర్స్ కేవలం లుక్ పోస్టర్ అది కూడా తక్కువ డీటెయిల్స్‌తో అందించారు. కానీ ఫైనల్‌గా ఈ సినిమా నుంచి సాలిడ్ అప్డేట్ వచ్చే ఛాన్స్ ఉన్నట్టు స్ట్రాంగ్ బజ్ వినిపిస్తోంది. దీని ప్రకారం ఓ గ్లింప్స్‌లాంటిది సినిమానుంచి అతి త్వరలోనే వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. దీనితోనే రిలీజ్ కోసం కూడా క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉన్నట్టు టాక్. ప్రస్తుతానికి మేకర్స్ గ్రాండ్ లెవెల్లో చేస్తున్న ఈ సినిమాకి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నాడు అలాగే ఇమాన్వి ప్రభాస్ సరసన నడుస్తుండగా మరింత మంది అగ్ర తారాగణం నటిస్తున్నారు. అలాగే మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్నారు.



# రీరిలీజ్‌కి.. శంకర్ సెన్సేషనల్ హిట్ 'రోబో'?

ఇండియన్ సినిమా దగ్గర పాత్ బ్రేకింగ్ సినిమాల్లో సూపర్ స్టార్ రజినీకాంత్ అలాగే ఓజి డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో వచ్చిన సెన్సేషనల్ హిట్ సినిమా "రోబో" కూడా ఒకటి. అప్పట్లోనే భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా రికార్డులు సెట్ చేసిన ఈ సినిమా బిగ్ స్క్రీన్స్‌పై వండర్ఫుల్ ఎక్స్ పీరియన్స్‌ని ఆడియెన్స్‌కి అందించింది. తెలుగులో కూడా భారీ వసూళ్లు రాబట్టిన ఈ సినిమా రీరిలీజ్ కోసం కూడా చాలామంది ఎప్పుడునుంచో ఎదురు చూస్తున్నారు. మరోసారి ఆ విజువల్ యాక్షన్ వండర్‌ని విట్నెస్ చెయ్యాలని కొందరు, అప్పుడు మిస్ అయ్యాం ఈసారి చూడాలని మరికొందరు కోరుకున్నారు. అయితే ఫైనల్‌గా వారికి గుడ్ న్యూస్ వచ్చేలానే ఉంది. అయితే ఈ సినిమా ప్రస్తుతానికి కేవలం తెలుగు రిలీజ్ మాత్రమే ఫిక్స్ చేసుకున్నట్టు వినిపిస్తోంది. బాహుబలి ది ఎపిక్ తరహాలోనే పాన్ ఇండియా లెవెల్లో విడుదల చేస్తే దీని ఇంపాక్ట్ ఇంకా ఎక్కువ ఉండొచ్చు కానీ దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ సినిమాకి ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు అలాగే కళానిధి మారన్ నిర్మాణం వహించారు.


హాట్ స్టార్!




# మళ్లీ.. కామెడీ ట్రాక్‌పైకి

కామెడీ కింగ్ అల్లరి నరేష్ మళ్లీ తన అసలైన రూట్‌లోకి వచ్చేస్తున్నారు. వైవిధ్యమైన కథలతో మెప్పిస్తూనే, ఈసారి ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించడానికి సరికొత్త ఫాంటసీ కామెడీతో సిద్ధమయ్యారు. ఆయన నటిస్తున్న 65వ చిత్రానికి 'రంభ ఊర్వశి మేనక' అనే క్రేజీ టైటిల్‌ను ఖరారు చేశారు. నరేష్ పుట్టినరోజు కానుకగా విడుదల చేసిన ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. చంద్రమోహన్ చింతాడ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ బ్యానర్లపై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు 'కామెడీ గోస్ కాస్మిక్' అనే ట్యాగ్‌లైన్ పెట్టారు. దానికి తగ్గట్టుగానే ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చాలా వినూత్నంగా డిజైన్ చేశారు. పోస్టర్‌లో అల్లరి నరేష్ స్టైలిష్ లుక్‌లో స్వర్గపు మెట్లపై కూర్చొని కనిపించారు. చేతిలో పెన్ను, రంభ, ఊర్వశి, మేనక పేర్లు రాసి ఉన్న ఒక పత్రం (స్క్రోల్) పట్టుకుని ఉండగా.. మేఘాల మధ్య అప్సరసలు ఆయన చుట్టూ తిరుగుతున్నట్టు చూపించారు. దైవిక అంశాలతో కూడిన ఈపోస్టర్ చూస్తుంటే, సినిమాలో వినోదం ఏ రేంజ్‌లో ఉండబోతోందో అర్థమవుతోంది. నరేష్ మార్క్ కామెడీకి తోడు ఫాంటసీ ఎలిమెంట్స్ కూడా తోడవడంతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి.

చిత్రంలో నరేష్‌తోపాటు వెన్నెల కిషోర్, సీనియర్ నరేష్, శ్రీనివాస్‌రెడ్డి, మురళీధర్ గౌడ్ లాంటి అగ్ర హాస్యనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. దీంతో థియేటర్లలో నవ్వుల పండగే అని చెప్పొచ్చు. టెక్నికల్ టీమ్ విషయానికి వస్తే.. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తుండగా, రామ్‌రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న 'రంభ ఊర్వశి మేనక' చిత్రాన్ని సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేశారు.




# ఇక సమంత ఆ పాత్రలోనే కనిపిస్తుందా..?



'మా ఇంటి బంగారం' చిత్రంతో బ్లాక్‌బస్టర్ రీఎంట్రీ ఇచ్చిన స్టార్ హీరోయిన్ సమంత, ఇప్పుడు నిర్మాణ రంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తుంది. తన భర్త రాజ్‌తో కలిసి యువ నటీనటులు, సరికొత్త దర్శకులను ప్రోత్సహిస్తూ టాలీవుడ్‌లో వరుస కంటెంట్-ఓరియెంటెడ్ చిత్రాలను నిర్మించేందుకు ఆమె రెడీ అవుతోంది. గతంలో తాను నిర్మించిన 'శుభం' సినిమా తరహాలో కాకుండా, ఈ కొత్త ప్రాజెక్టులలో ఆమె నటించకుండా కేవలం తెరవెనుక మాత్రమే ఉండి సరికొత్త టాలెంట్‌ను సపోర్ట్ చేయనుంది. ప్రస్తుతం సమంత మెటర్నిటీ బ్రేక్‌లో ఉంది. 'మా ఇంటి బంగారం' వంటి భారీ విజయం తర్వాత వరుసగా సినిమాలు సైన్ చేయకుండా, ఒరిజినల్ కథలకు ప్రాధాన్యతనిచ్చేలా ఒక బలమైన ప్రొడక్షన్ లైనప్‌ను సెట్ చేసుకుంటుంది. ఇందులో భాగంగానే ఇప్పటికే పలువురు యంగ్ ఫిల్మ్‌మేకర్స్‌తో చర్చలు ముగిశాయని, రాబోయే కొద్ది నెలల్లోనే వీటికి సంబంధించిన అధికారిక ప్రకటనలు రానున్నాయని సమాచారం.